the timbakktu collective
life, we celebrate you

టింబక్టు కలెక్టివ్

# చిన్నారి నేస్తం

సంచిక : 32 పుటలు : 24 నవంబర్ - డిసెంబర్ 2025




చిగురు

ఆకర్షణీయం | ఆహ్లాదకరం | ఆసక్తికరం | అమూల్యం | అపురూపం

పిల్లల కోసం పిల్లల ద్వారా రూపొందించిన పత్రిక!

the timbaktu collective
life, we celebrate you

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108



## పత్రిక కోసం సహాయ సహకారాలు

సహకారం: చిగురు టీం

ముఖచిత్రం, డిజైనింగ్: అడవి రాముడు

బొమ్మలు : బాలల సంఘాల పిల్లలు, మిళిత పిల్లలు

సంపాదకీయం :








ప్రియమైన మిత్రులారా!
అందరికీ శుభాకాంక్షలు.

సంపాదకీయం

## పాట

క్రిస్మస్ పండుగ వచ్చింది
సంతోషము తెచ్చింది

గొల్లలు కానుక తెచ్చారు,
బాల యేసు నవ్వారు.

బజారుకెళ్ళి చూశాం తాత,
చెప్పాడు మాకు మంచి మాట.

బొమ్మలు బహుమతులు తెచ్చాం,
అందరం కలిసి పంచాం.

నవ్వులు పూశాయి ఇంటింతా,
సంతోషమే మన హృదయం అంతా!

హ్యాపీ హ్యాపీ క్రిస్మస్,
మేరీ మేరీ క్రిస్మస్!

కృతజ్ఞతలతో...
మీ సంపాదక బృందం.

ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే

the timbaktu collective

life, we celebrate you

# ఇది నా పుస్తకం



నా పేరు:........................................

తరగతి:........................................

బాలల సంఘం:................................

గ్రామం:........................................

మండలం:....................................



సి. కే నవ్యశ్రీ ,8వ తరగతి, మునిమడుగు ,సింహం బాలల సంఘం





యు.జాహ్నవి, 9వ తరగతి, దొడగట్ట

## ఇందులో

1. గుణింతాలతో కథ : నది కథ ....................05
2. సూక్తులు - పొడుపు కథలు, చిలిపి ప్రశ్నలు..06
3. మేము రాసిన కథ: స్నేహం నేర్పిన దారి......07
4. గేయాలు..........................................08
5. బొమ్మకు రంగులు వేద్దాం!.......................09

6. బాలసాహిత్యం... రంగుల కథ.............10
7. జనరల్ నాలెడ్జ్: వర్షం వాసన............11
8. బాలల హక్కులు: కనిపించని బాలుడు...12
9. బన్ని గడ్డి భూములు.........................14
10. పాట- పసిపిల్లలు............................15



కే.ఎం. అక్షర,
గరిమేకలపల్లి,
నెహ్రూ బాలల సంఘం




సి.జోష్నా, 8వ తరగతి,
ఆకాశం బాలల సంఘం, చిన్నపరెడ్డిపల్లి





బి.అఖిల, 6వ తరగతి,
ఇంద్రధనస్సు బాలల సంఘం

11. కథకు బొమ్మ:....అమ్మ మాట.................16
12. ఊహావిహారం మరియు సైన్సు ..............17
13. ఇంగ్లీష్ మరియు తెలుగు కథ...............18
14. లాజికల్ రీజనింగ్.............................19
15. ఇంగ్లీష్ - వింగ్లీష్.....Who................20

16. నేను గీసిన చిత్రం...........................21
17. నేను గీసిన చిత్రం...........................22
18. రవి తోట .....................................23
19. పిల్లల కార్యక్రమాలు ........................24



బి. ప్రవీణ్, 4వ తరగతి,
రెడ్డివారిపల్లి, రామగిరి

కింది గుణింతాలను కలుపుతూ పదాలను రాద్దాం!.

కం — దులు ________, డలు ________, పలు ________, సలి ________, కర ________

నం — గనాచి________, దుడు ________, దన ________, దీశ ________

కింది పదాలను గీతలకు తగిన విధంగా రాద్దాం!

దండగ దంతాలు

---

దంచుట దండము

---

దండలు దొంగ

---





## నది కథ

అనగనగా ఒక అందమైన నది. కొండలు, కోనలలో మొదలై ఊరు, నగరాల గుండా జల జల, జర జర అనుకుంటూ ముందుకు వెళుతూ ఉంది.

నది ఏ చోటికి పోయిన అందరికీ నీటిని అందుబాటులో ఉంచింది.
రైతులు తమ పంట పొలాలకు ఈ నది నీరు వాడారు. మిగిలిన వారు ఇంటికి వంటికి ఇతర పనులకు వాడారు.
ఇలా చాలా జీవులు తమ అవసరాలకు వాడారు.

ఒకరోజు నది ఒక విశాలమైన నగరం చేరింది. ఆ నగరం వారు నదిపై ఒక సుందరమైన వంతెన తయారు చేసుకుని నదికి ఇటు అటు తమ అవసరాల కోసం పోయేవారు.

వంతెనపై నిలబడి కొందరు నది అందం, విశేషాలు, ఉపయోగాలు, గురించి మంచిగా పొగిడారు. కొందరు నదిలో పూలు వేసి నదిని దేవతలా పూజించారు.

కొందరు నదిలో దీపాలు వదిలి తమ కోరికలు కోరారు. కొందరైతే మరీ ఘోరంగా నది వేగం వలన కలిగే చెడు గురించి వివరించారు.
పై విధంగా నది గురించి మనుషులు మంచిగా, చెడుగా వేరు వేరుగా అంటారు. కానీ నది ఎవరి మాటలు వినకుండా తను ముందుకు పోతుంది.

### ఎందుకో తెలుసా?

నది ఒకే మాట దృఢంగా "నేను నా పనిలో మంచి చేయడం కోసం ముందుకు పోతాను. ఎవరి మాటలకు నేను పొంగిపోయి లేదా కృంగిపోయి నేను చేయాలనుకునే మంచిని వదలను."

ఈ విధంగా నది చివర వరకు తను మంచి దారిలో ముందుకు వెళుతూనే ఉంది.
మనిషి కూడా జీవితంలో నది లాగే మంచి కోసం తను చేసే పనులు చేసుకుంటూ పోవాలి.
పొగిడితే లేదా తిడితే తమ మంచి పనులు ఆపకూడదు. మంచి నదిలా జీవించాలి.



సేకరణ: అనూష మరియు వనిత ,
శేషంపల్లి,
అల్లూరి సీతారామరాజు బాలల సంఘం.

ఎస్. ప్రీతి, 6వ తరగతి, కుంటిమద్ది.



1. అడుగులు వేసే కొద్ది తోక తరుగుతుంది?
2. సూర్యుడు చూడని మడుగు చాకలి తాకని గంగ ఏమిటది?
3. ఆకాశంలో చెట్టు చెట్లను పూలు ఎంత కొట్టిన రాలవు ఏమిటవి?
4. ప్రాణం ఉన్న కదల లేనిది ఏమిటది?
5. కత్తి లేకుండా కోయగలిగేది ఏమిటి?
6. వందమంది దొంగలను ఒకే తాడుతో బంధిస్తారు ఏమిటది?
7. కన్ను కొడుతుంది కాలు దువ్వుతుంది కలబడుతుంది ఏమిటది?
8. వెయ్యి కళ్లపిల్లి వేటకు పోయింది?
9. వెలుతురు ఉన్నప్పుడే కనబడుతుంది, చీకటి పడితే మాయమవుతుంది ఏమిటది?
10. చిత్రమైన చీర కట్టి షికారుకు వెళ్ళిన చిన్నది పూసిన వాటికే కానీ కాసిన వాటికి పోనే పోదు?
11. నీరు లేని సముద్రాన్ని భద్రంగా దాటించేది ఏది?
12. గూటిలో గువ్వ ఎంత గుంజినా రాదు అటు ఇటు కదులును?
13. చిటపట చినుకులు చిటారు చినుకులు ఎంత కురిచిన వరదలు రావు?
14. అంతా కాదు విడ్డూరం కాదు అయినా అది వస్తే అందరూ నోరు తెరిస్తారో ఏమిటది?
15. ఒక గదికి కోటి తలుపులు ఏమిటది?

బి పూర్విక, కంబాలపల్లి
హెచ్ కృపారాణి ఆర్.లోచర్ల.
ఆర్. రజిత
కే. సంధ్య, బసనేపల్లి



జవాబులు:1. సూది దారం 2. కొబ్బరినీళ్లు 3. నక్షత్రాలు 4. చెట్టు
5. గాలి.6.చీపురు 7. కోడిపుంజు 8. వల 9. నీడ 10. సీతాకోకచిలుక
11. ఒంటె12. నాలుక 13. కన్నీళ్లు 14. ఆ.15. తేనె పట్టు

## చిలిపి ప్రశ్నలు

1. వ్యాపారస్తులు ఇష్టపడే బడి?
2. జబ్బులకు పనిచేయని మందు?
3. దండ కుచ్చలేని పూస ఏమిటి ?
4. అమ్మ చేయలేని పాకం ఏమిటి?
5. గీయలేని కోణం ఏమిటి?
6. ఎప్పటికీ మారని తరం ఏమిటి?
7. వర్షంలో వేసుకోలేని గొడుగు ఏమిటి?
8. రైతులు ఇష్టపడే బడి ఏమిటి?
9. అందరూ భయపడే బడి ఏమిటి?
10. రైలు ఆగని స్టేషన్?



శరణ్య, 7వ తరగతి, దొడగట్ట
తెనాలి రామకృష్ణ బాలల సంఘం

జవాబు: 1. రాబడి 2. నల్ల మందు 3. వెన్నుపూస 4. కానిపాకం
5. కుంభకోణం 6. వందేమాతరం 7. పుట్టగొడుగు 8. దిగుబడి
9. చేతబడి 10. ఫైర్ స్టేషన్



జి.భవాని, ఈ.దివ్య సాయి శ్రీ, ఎం.పుష్పలత, గొల్లపల్లి.





బి.భరత్, శ్రీహరిపురం, చాచా నెహ్రూ బాలల సంఘం

సంతోషం




# స్నేహం నేర్పిన దారి

రామాపురం గ్రామంలో సుబ్బారాయుడు,నాగరాజు అనే వ్యక్తులు ఉండేవారు.

గ్రామానికి తాగు నీరు అందేది కొండపై ఉన్న వాగు నుంచి మాత్రమే. అక్కడికి వెళ్లే దారి చాలా సన్నగా ఉండేది.

ఒక రోజు సుబ్బారాయుడు నీళ్ల తీసుకుని వస్తుండగా, నాగరాజు వాగు వైపు వెళ్తూ దారిలో ఎదురు పడ్డాడు.



దారి ఇరుకుగా ఉండడంతో, ముందుగా ఎవరు పక్కకు జరగాలి అనే మాటతో ఇద్దరూ మొండిగా మాట్లాడుకున్నారు.

చివరకు తోసుకుంటూ ఇద్దరూ కింద పడిపోయారు. అదృష్టవశాత్తూ పెద్ద గాయాలు కాకపోయినా, బాగా భయపడ్డారు. పైకి ఎక్కుతుండగా ఇద్దరికీ ఒకే సంగతి అర్థమైంది.



"స్నేహంగా మాట్లాడి ఉండి ఉంటే, ఈ ప్రమాదం జరిగేది కాదు " అని.

ఆ రోజు నుంచి ఇద్దరూ మారిపోయారు. దారిలో ఎవరికైనా సహాయం కావాలంటే ముందుగా వీరే ముందుకు వచ్చేవారు.

గ్రామ పిల్లలకు కూడా ఒక మాట చెబుతూ ఉండేవారు.

"సన్నని దారి అయినా, జీవిత దారి అయినా, స్నేహపూర్వకంగా ఉంటే సమస్యలు రావు."

శ్రీజ, నల్లూరు,
తామర పువ్వు బాలల సంఘం



కింది గేయాలను అభినయంతోటి  బాగా పాడుదాం!.
మనకు నచ్చిన లయతోటి ఎక్కువ సార్లు పాడుదాం!

## గేయం







వాగుల్లో వంకల్లో నీళ్లు పరిగెత్తేను,
వర్షపు చినుకుల్తో నేలంతా తడిచేను.

వంకర వాగు దగ్గరకు వెళ్లడంలే మానేద్దాం,
అమ్మా నాన్న చెప్పేదంతా మనసారా వినేద్దాం.

గొడుగుల నీడలో సురక్షితంగా ఉందాం,
మంచి జ్ఞాపకాలతో నవ్వుతూ జీవిద్దాం.

– అలివేలమ్మ, చిగురు





బి.యం.రమ్య ,
6వ తరగతి,
వెన్నెల బాలల
సంఘం,బూచర్ల

ఇంట్లో అందరం కలిసాము
చింత తోపుకు వెళ్లాము

అక్క అన్నయ్యలు వచ్చారు
చింతకాయలు తెచ్చారు

నాన్న శుభ్రం చేసారు
అమ్మ అంగడికి  వెళ్లారు

పసుపు, మెంతి, ఉప్పు తెచ్చారు
గుండు  దగ్గర రుబ్బారు

రుచి  గల  పచ్చడి చేసాము
అందరం కలసి తిన్నాము



వి.భరత్ వి.జి పాళ్యం ఏడవ తరగతి.
టి.ఉషారాణి. బాలు, ఏడవ తరగతి
నేలతల్లి బాలల సంఘం

కింది బొమ్మకు నచ్చిన రంగులు వేద్దాం!
బొమ్మ మొత్తం రంగులతోటి నింపుదాం!



# పదవినోదం



| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 క్ష | | 2 ప | | ■ | 3 ఆ |
| | ■ | | ■ | ■ | |
| 4 య | 5 వ | | 6 | ■ | |
| | | ■ | 7 క | 8 ల | |
| ■ | 9 స | | | | ■ |
| 10 ఆ | | ■ | 11 ప | | |

**ఆధారాలు**

1 తప్పు చేసిన వారు చెప్పేది? 4

2.ముద్దుగా మాట్లాడితే చిలక___ అంటారు? 3

4. 18 సంవత్సరాలు నిండిన వారిని ఇలా అంటారు.4

7. పెన్ను మరలా.3

9 పొట్టి జుట్టు ఉన్నవాళ్లు పడవ జడ కోసం వాడేది.4

10.___మగలు.2

11. తిరిగి ఇవ్వడం గజిబిజి అయింది.3

**నిలువు:**

1.కత్తి పట్టి యుద్ధం చేసే వంశీయులుని ఏమంటారు.4

2.ముద్దుగా మాట్లాడితే చిలక___ అంటారు 4

3 ఖర్చుకు వ్యతిరేకము. 4

5. దొంతులు, క్రమాలు. 4

6. చీపురులు మరో విధంగా పైనుంచి కిందకు.4

8. తోక గజిబిజి అయింది.3



## గేయం

సూర్యుడోచ్చే సమయమయ్యే
చీకటివెల్లె వేలయ్యే
చుక్కలన్ని మాయమయ్యే

నింగి తెల్లగా మారుతుండే
పిట్టల అలికిడి పెరుగుతుండే
మేత కొరకు ఎగురుచుండే

చెట్ల నుంచి గాలి వీచే
మదికి హాయిని కలగజేసే

నింగి కిందన మిగుల హాయి
ఆ హాయిని కొలవలేమోయ్
ముసుగు తన్ని ఇంటనుండక

బయటికొచ్చి హాయి నొందుము
హుషారోచ్చి ఉరుకుతావు
చలాకీతో చదువుతావు

రచన: అలివేలమ్మ, చిగురు .




## రంగులు

నా పేరు సహస్ర
ఇది మా ఇల్లు.
తెల్లవారింది,
ఈ రోజు బట్టలు ఉతుక్కోవాల.
మా వీధిలో అందరూ ఉతుక్కుంటున్నారు.
నేను నా గౌను ఉతికాను.
అది పసుపు రంగు గౌను.
అమ్మ చీర ఉతికింది.
అది ఆకుపచ్చ రంగు చీర.
అత్త డాక్టర్ యూనిఫాముని ఉతికింది.
అది తెలుపు రంగు యూనిఫాము.
అన్న దుప్పటి ఉతికాడు
అది ఎరుపు రంగు దుప్పటి.
అక్క షాల్ ఉతికింది.
అది గులాబీ రంగు షాలు.
మామ ఖాకీయూనిఫామ్ ఉతికాడు .
హహహా! అది ఖాకీ రంగు.
అన్ని బట్టలూ ఉతికేశాం.
వీధుల్లో సబ్బు నీళ్ళ మడుగులు
వాటిల్లో ఇంద్రధనుస్సులు!
రంగురంగుల ఇంద్రధనుస్సులు!!

రచన: రాధ మండువ, రిషీవ్యాలీ స్కూల్

the timbaktu collective
life, we celebrate you

జనరల్ నాలెడ్జ్ తెలుసుకుందాం! నేర్చుకుందాం!
జీవనాన్ని సులభతరం చేసుకుందాం!

1.గుండెను తలలో కలిగి ఉన్న జీవి ఏది?

2. భారతదేశపు జాతీయ నది ఏది?

3. నీళ్లు ఎన్ని డిగ్రీల సెల్సియస్ దగ్గర మరుగుతాయి?

4. భారతదేశ మొట్టమొదటి మహిళా ఐపీఎస్ ఎవరు?

5. మానవ శరీరంలో పుట్టినప్పటినుంచి చనిపోయే వరకు మార్పు చెందని అవయవం ఏది ?

6. మానవ శరీరంలో తనకు తానే రీజనరేట్ చేసుకునే అవయవాలు ఏవీ ?

7. ఎలక్ట్రిక్ బల్బులో ఉండే ఫిలమెంట్ ఏ మూలకంతో తయారవుతుంది?

8. దీపావళి రోజున కాల్చే కాకర పువ్వులు ఏ మూలకంతో పూత పూయబడును?

9. మానవ శరీరంలో నాడీ కణం మరొక నాడీ కణమును ఏర్పాటు చేయడానికి ఉపయోగపడే భాగంఏది?

10. భూమికి ఊపిరితిత్తుల లాగా పని చేసేవి ?

కే. సంధ్య , 7 క్లాస్ బృందావనం బాలల సంఘం
టీ.జ్యోష్నా , ఎనిమిదవ తరగతి , ప్యాదిండి.

---

1.రొయ్య 2.గంగా నది 3.100 డిగ్రీల సెల్సియస్ 4. కిరణ్ బేడీ 5.కంటి పాప
6.కాలేయం, తల వెంట్రుకలు, కాలి చేతి గోళ్లు 7. టంగ్స్టన్ 8.మెగ్నీషియం
9. డెన్డ్రైట్ రెండు నాడీ కణములను కలిపే భాగం, నాడీ సంధి 10. అడవులు



జనరల్ నాలెడ్జ్

## వర్షం వచ్చినప్పుడు వచ్చే మట్టి వాసనకు కారణం ఏది?



వర్షం పడినప్పుడు మట్టి నుంచి వచ్చే సువాసన అంటే చాలామందికి ఇష్టం ఎందుకంటే ఇలాంటి సువాసన మరెప్పుడు రాదు. కేవలం వర్షం పడిన తర్వాత మాత్రమే వస్తుంది. అయితే ఆ సువాసన వెనుక ఒక కెమిస్ట్రీ దాగి ఉందని మీకు తెలుసా?

నిజానికి ఆ సువాసన కేవలం మట్టి నుంచి మాత్రమే కాదు మొక్కలు, ఉరుములు, వర్షం వల్ల కూడా వస్తుందంట !
తొలకరి వర్షం పడినప్పుడు మట్టిలో ఉండే స్ట్రెప్టో మైసస్ అనే బాక్టీరియా జియోస్మిన్ అనే రసాయనాన్ని విడుదల చేస్తుంది. అలాగే వర్షానికి మొక్కల ఆకులో ఉండే టాపిన్ అనే కర్బన సమ్మేళనాలు బయటికి వస్తాయి.

ఇక ఉరుములతో కూడిన వర్షం పడినప్పుడు గాలి శుభ్రం అవుతుంది. దీనితో ఓజోన్ వాసన స్పష్టంగా వస్తుంది ఇలా ఈ మూడు సువాసనలు వర్షం పడినప్పుడు గాలిలో కలిసి ఉంటాయి. అందువల్ల అలాంటి మట్టి వాసన అందరిని ఆకట్టుకుంటుంది

రచన: అలివేలమ్మ, చిగురు .



# కనిపించని బాలుడు



"అరే, ఆదిత్య ఎక్కడున్నాడో చూశావా?"
అతడిని అందరూ కనిపించని బాలుడు అని పిలుస్తుంటారు .

మిస్ కార్లోట్టి (ఇప్పుడక్కడ పిల్లలు మిస్ కార్తీకా అని పిలుస్తారు) క్లాస్‌లో కూడా అతడిని గమనించడం అంత ఈజీ కాదు. ఎందుకంటే ఆమెకి ఎక్కువసేపూ నిరంజన్, సాన్వి లాంటి అల్లరి పిల్లలతోనే బిజీగా ఉండాలి.



నిరంజన్ ఎప్పుడూ గట్టిగా మాట్లాడుతూనే ఉంటాడు. సాన్వికి తనది కానిదేమీ నచ్చదు. వాళ్లిద్దరూ కలిసి క్లాస్‌లో ఒక చిన్న కచేరీ చేస్తూనే ఉంటారు. కానీ ఆదిత్య మాత్రం నిశ్శబ్దంగా, మూలన కూర్చుని, ఎవరికీ కనిపించకుండా ఉండటమే ఇష్టం.



బెల్ మోగగానే అందరూ ఆటస్థలానికి పరుగెత్తుతారు. మిథున్ మరియు జయ్ కిక్‌బాల్ ఆట కోసం ఆటగాళ్లను ఎంచుకోవడం మొదలుపెడతారు. ముందుగా మంచి ఆటగాళ్లను, తర్వాత తమ స్నేహితులను,తర్వాత మిగతావాళ్లలో తెలిసిన వారిని చివరికి ఎప్పటిలాగే ఒక్కడే మిగిలిపోతాడు.

ఆదిత్య.



అతను ఇంకా ఎదురు చూస్తూనే ఉంటాడు. జయ్ ఒకసారి అతని వైపు చూసి వెంటనే మరోవైపు తిరుగుతాడు. "సరే, ఇంత మంది చాలు. ఆట మొదలుపెడ్దాం!" అంటాడు.



లంచ్ టైమ్‌లో మాధవి తన పుట్టినరోజు పార్టీ గురించి చెబుతుంది. "స్విమ్మింగ్ పూల్‌లో రోప్ స్వింగ్ అద్భుతంగా ఉంది!" అంటాడు జయ్. "అవును, వాటర్‌స్లైడ్ కూడా జోష్!" అంటుంది ఫరీనా. "మీరు హ్యాపీగా ఉన్నారంటే నాకు చాలు," అని నవ్వుతుంది మాధవి. అందరూ సంతోషంతో మాట్లాడుకుంటారు. కానీ ఆదిత్య మాత్రం ఆ పార్టీకే పిలవబడలేదు.

"చూసే సమయం"లో పిల్లలు ఆటలు ఆడుతారు, పుస్తకాలు చదువుతారు. ఆదిత్య మాత్రం తన టేబుల్ దగ్గర కూర్చుని వరుసగా చిత్రాలు వేస్తూనే ఉంటాడు.




అతడు భవనాలను ఎక్కే అగ్ని ఉగిరించే డ్రాగన్‌లను గీస్తాడు.
అంతరిక్షంలో యుద్ధం చేసే ఏలియన్లను గీస్తాడు. రత్నాలు వెతికే దొంగల్ని గీస్తాడు. మిత్రులను చేసుకునే సూపర్‌హీరోలను గీస్తాడు.



సోమవారం, మిస్ కార్తీకా కొత్త విద్యార్థి జయంత్‌ని క్లాస్‌కి పరిచయం చేస్తుంది.

ఆదిత్య నిశ్శబ్దంగా చిన్న చిరునవ్వు ఇస్తాడు. మిగతా పిల్లలు మాత్రం జయంత్ "కూల్ ఫ్రెండ్" అవుతాడా అని గమనిస్తూనే ఉంటారు.



లంచ్ టైమ్‌లో జయంత్ స్టిక్స్‌తో తింటుండగా, "అది ఏంట్రా?" అని అడుగుతారు. "ఇది బుల్గోగి కొరియన్ బార్బిక్యూ బీఫ్. నానమ్మ చేసి పెట్టింది," అంటాడు జయంత్.
"అయ్యో! బూగర్-గీలా? నేనైతే తినను!" అంటూ నవ్వుల్లో మునుగుతారు పిల్లలు.కానీ ఆదిత్య మాత్రం నవ్వడు. తాను కనిపించకుండా ఉండటం బాగానా లేక కనిపించి ఇతరుల నవ్వుల బారిన పడటమా ఆలోచిస్తూనే ఉంటాడు.




మరుసటి రోజు జయంత్ తన బ్యాగ్ పెట్టడానికి వెళ్లినప్పుడు ఒక చిన్న కాగితం కనిపిస్తుంది. జయంత్, నాకైతే బుల్గోగి బాగానే అనిపించింది. ఆదిత్య "నువ్వేనా ఆదిత్య?" అని జయంత్ అడుగుతాడు."అవును "నోటు పెట్టినందుకు థాంక్స్," అంటాడు జయంత్.



రీసెస్ టైమ్‌లో ఆదిత్య నేలపై చాక్‌తో డ్రాయింగ్ వేస్తుంటాడు.

ఆ సమయంలో ఎమిల్ జయంత్‌ని ఆటకు పిలుస్తాడు. పోయే ముందు జయంత్, "నీ డ్రాయింగ్ చాలా బాగుంది!" అని చెబుతాడు.



తరువాత క్లాస్‌లో టీచర్ ఒక ప్రాజెక్ట్ కోసం గ్రూపులు చేయమని చెబుతుంది. ఆదిత్య జయంత్ దగ్గరికి వెళ్తాడు. "నేను ఇప్పటికే జయంత్‌తో ఉన్నాను," అంటాడు ఎమిల్. ఆదిత్య తలదించుకుని నిలబడి ఉంటాడు.



"ముగ్గురం ఉండొచ్చుకదా, ఎమిల్," అంటాడు జయంత్. "అలాగే," అంటాడు ఎమిల్. ప్రాజెక్ట్ కోసం ఒక పాత ఇల్లు ఉన్న ఫోటో ఇస్తారు.

"ఇలాంటి ఇళ్లలో ఎలాంటి మనుషులు ఉండొచ్చు?" అని అడుగుతాడు ఎమిల్. "ఆదిత్య వాళ్లను గీస్తే బాగుంటుంది," అంటాడు జయంత్.





ఆదిత్య ఆనందంగా తన లక్కీ పెన్ తీస్తాడు. లంచ్ టైమ్ మళ్లీ వస్తుంది. ఆదిత్యకు ఇది ఎప్పుడూ ఇష్టం ఉండదు.

అందరూ నవ్వుకుంటూ, మాట్లాడుకుంటూ ఉంటారు. ఆదిత్య తప్ప.



"హే ఆదిత్య! ఇక్కడికివ్వు!" అని జయంత్ పిలుస్తాడు. ఎమిల్ కూడా కూర్చోవడానికి చోటు ఇస్తాడు. "కుకీ కావాలా?" అని జయంత్ అడుగుతాడు. "థాంక్స్!" అని చిరునవ్వుతో అంటాడు ఆదిత్య.

**ఆ రోజు, ఆదిత్య ఇక కనిపించని బాలుడు కాదు.**



కథ: ట్రూడీ లుడ్విగ్, చిత్రాలు: పట్రీస్ బార్టన్
సహకారం : బబ్లూ గంగూలి, టింబక్టు కలెక్టివ్






# బన్నీ గడ్డి భూములు

**చిన్నారులూ, ప్రకృతి లోకంలోకి ఒక చిన్న ప్రయాణం!**
గుజరాత్‌లోని కచ్ జిల్లాలో ఒక అద్భుతమైన ప్రదేశం ఉంది. అది "బన్నీ గడ్డి భూములు" . ఇవి సాధారణ గడ్డి భూములు కాదు, ఆసియాలోనే అతిపెద్ద గడ్డి భూములలో ఒకటి! దాదాపు 3,847 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ప్రకృతి అందాలను మనకు చూపిస్తున్నాయి.

ఇక్కడ సింధు నది ప్రవహించేది. భూకంపాల వల్ల నది దారి మారిపోవడంతో, ఈ నేల నెమ్మదిగా ఉప్పుగా, విశాలమైన గడ్డి మైదానంగా మారింది.
ఇక్కడ వర్షాలు తక్కువైనా, ప్రత్యేకమైన గడ్డి జాతులు బాగా పెరుగుతాయి.

## బన్నీ మనకు నేర్పేది

జీవావరణ శాస్త్రం (Ecology) అంటే జీవులు మరియు వాటి చుట్టూ ఉన్న వాతావరణం మధ్య సంబంధం. బన్నీ దీనికి అద్భుతమైన ఉదాహరణ. ఇక్కడి గడ్డి, జంతువులు, నేల ఒకదానికొకటి స్నేహంగా ఉంటాయి.

## బన్నీలోని వణ్యప్రాణులు

బన్నీ జీవవైవిధ్యానికి ప్రసిద్ధి.ఇక్కడ మీరు చూడగల జంతువులు: కృష్ణ జింకలు, చింకారా, తోడేళ్లు, గోల్డెన్ జాకాల్, ఇండియన్ హేర్, అరుదైన ఇండియన్ వైల్డ్ అస్స్.

పక్షులు ప్రేమికులకు ఇక్కడ పండుగలా ఉంటుంది. వలస పక్షులైన ఫ్లెమింగోలు,కొంగలు వర్షాకాలంలో ఇక్కడికి వస్తాయి.

## ప్రత్యేకమైన బన్నీ గేదెలు

ఇక్కడి ప్రజలు పెంచే బన్నీ గేదెలు చాలా తెలివైనవి. తక్కువ నీటితో బాగానే జీవిస్తాయి. ఉప్పు నేలలో దొరికే గడ్డిని తింటాయి. చాలా పాలు ఇస్తాయి.
ఈ గేదెలు తమ యజమానులను గుర్తుపడతాయి. రాత్రి మేతకు వెళ్లి, ఉదయానికి స్వయంగా ఇంటికి చేరుకుంటాయి, చూడండి ఎంత తెలివి!



## మాల్ధారీలు – ప్రకృతి బిడ్డలు

బన్నీలో నివసించే పశుపోషకులను మాల్ధారీలు అంటారు.వారి ఇళ్లు భూంగాస్ గుండ్రంగా, మట్టితో నిర్మించిన, భూకంపాలకు కూడా తట్టుకునే ఇళ్లు.
మాల్ధారీ మహిళలు చేసే ఎంబ్రాయిడరీ ప్రపంచ ప్రసిద్ధి.



ఈ అందమైన ప్రాంతాన్ని ప్రోసోపిస్ జులిఫ్లోరా (సీమ జాలి చెట్టు) ఒక పెద్ద సమస్య వేధిస్తోంది. ఇది వేగంగా వ్యాపించి స్థానిక గడ్డిని నశింపజేస్తోంది. పశువులకు గడ్డి తగ్గుతోంది. నేలలో లవణం పెరుగుతోంది.

**ప్రకృతిలో ప్రతి గడ్డి మొక్క, ప్రతి జంతువు, ప్రతి పక్షి ఎంతో ముఖ్యమైనది.** మనమూ బన్నీ లాంటి అందమైన ప్రాంతాలను కాపాడాలి, ప్రకృతి స్నేహితులం కావాలి!










ఎన్. ముఖేష్,
కల్పవల్లి టీం.

# పిల్లలము పసిపిల్లలము

పల్లవి :
పిల్లలము పసిపిల్లలము
కూనలము పసికూనలము
మాకెందుకు ఈ శాపం
మేమేం చేశాం నేరం ॥ పిల్లలము ॥

చరణం:
పుస్తకాలు భారమై భుజాలపై పడకుండా
పువ్వు లాంటి బాల్యము పగిలిపోనియ్యకుండా
ఆడుకునే రోజులు మాయమైపోయిన
మా కలలలో ఆశలు ఇంకా ఉన్నాయన్న ॥ పిల్లలము ॥

చరణం :
ప్రతి ఉదయం భయం ప్రతి సాయంత్రం బాధ
మా మనసులు ఒక్కటే శాంతి కోసం దాహం
ఎవరైనా విన్నారా మా చిన్న గుండెల మాట
ప్రేమతో నడిపిస్తే మారిపోతుంది జీవితమంతా ॥ పిల్లలము ॥

చరణం:
గురువులు చేయి చాపితే
వెలుగులు చుట్టూ నిండితే
పసి మనసుకు దొరుకుతుంది
కొత్త ప్రపంచం కనబడుతుంది
మాపై ఒత్తిడి లేకుండా చదువు ప్రేమగా చెప్తే
మేము కూడా ఆకాశమంత ఎగురుతాం ॥ పిల్లలము ॥



సేకరణ : దామోదర్, చిగురు

కింది కథ చదివి, కథకు అనుగుణంగా
మీకు నచ్చిన విధంగా బొమ్మ గీద్దాం!

కథకు బొమ్మలు గీయండి.

# అమ్మ మాట

అనగనగా ఒక ఊరిలో రాము అనే తెలివైన అబ్బాయి ఉండేవాడు. కానీ కొంచెం మొండివాడు.

ఒక రోజు రాముకు మామిడిపండు తినాలనిపించింది. వెంటనే తన అమ్మ దగ్గరకు వచ్చి , "అమ్మా! నాకు మామిడిపండు తినాలని ఉంది.
కోయడానికి తోటకు వెళ్తాను" అని అన్నాడు.

అప్పుడా అమ్మ ప్రేమగా, "బాబూ! మామిడి పండ్లు చెట్టు పైన ఉంటాయి నీకు అందవు . నేను సంతలోకి వెళ్ళినప్పుడు మామిడిపండ్లు కొంటానులే" అంది.



సి.కే. నవ్యశ్రీ
8వ తరగతి,
మునిమడుగు,
సింహం బాలల సంఘం

కానీ రాము అమ్మ మాట వినకుండా, ఒంటరిగా తోటలోకి వెళ్లి, ఒక పెద్ద చెట్టుపై పండు చూసి ఆనందంతో చెట్టు ఎక్కాడు.

పండు కోయబోతున్నప్పుడు కాలు జారి కొమ్మ విరిగిపోయింది.

రాము నేలపై పడిపోయాడు. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం ఏమీ జరగలేదు కానీ చాలా భయపడ్డాడు.

అప్పుడు రాము మనసులో అనుకున్నాడు
"అమ్మ చెప్పిన మాట వింటే ఇంత కష్టముండేదా?
ఇకపై అమ్మ మాట తప్పకుండా వింటాను."

అందుకే ఆరోజు నుండి రాము పెద్దవారి మాటలను గౌరవంగా వింటూ ఉండేవాడు.
తల్లిదండ్రుల మాట వింటే మేలే జరుగుతుంది.



ఎం.నవ్య శ్రీ
ముష్టి కోవెల
కృష్ణ జింక బాల సంఘం

కింది బొమ్మ ఆధారంగా పదాలు, వాక్యాలు, కథ, గేయం....
మనకు నచ్చిన విధంగా రాద్దాము!



# ప్రయోగం

పిల్లలు ఈ పత్రికలో మీకు ఒక సైన్స్ కథ చెప్తాను. దానికి మీరు ప్రయోగ విధానము రాయాలి. ఎలాగంటే ప్రయోగం పేరు, ఉద్దేశము, పరికరాలు, ఫలితము. ఇలా అన్నమాట!

ఒక రోజు నాలుగు కొవ్వొత్తులు మాట్లాడుకుంటూ ఉన్నాయి. చిన్నది, మధ్యది, పెద్దది, ఇంకా " గ్లాస్ లేకుండా నేనే వెలిగిపోతా! " అని గర్వంగా చెప్పుకునే కొవ్వొత్తి.

టీచర్ వచ్చి అన్నాడు: "మీకు ఒక పరీక్ష, ఎవరు ఎంత సేపు వెలుగుతారో చూద్దామా? " అన్ని కొవ్వొత్తులు సిద్ధమయ్యాయి.

టీచర్ : చిన్న కొవ్వొత్తిపై చిన్న గ్లాస్ పెట్టాడు. మధ్య కొవ్వొత్తిపై మధ్య రకం గ్లాస్ పెట్టాడు. పెద్ద కొవ్వొత్తిపై పెద్ద గ్లాస్ పెట్టాడు. చివరి కొవ్వొత్తిపై ఏ గ్లాస్ కూడా పెట్టలేదు.

మంట పెట్టగానే అందరూ వెలిగిపోయారు! ఇప్పుడు ఆ నాలుగు కొవ్వొత్తులు ఒకరికొకరు చూసుకుంటూ ఇలా అనుకుంటున్నాయి.

చిన్న గ్లాస్ కింద ఉన్న కొవ్వొత్తి :
"అరే! నాకు ఊపిరి తగ్గుతోంది! ఇక్కడ గాలి చాలా తక్కువగా ఉంది. నేను ఆరిపోతున్నా, అని త్వరగా ఆరి పోయింది.

మధ్య గ్లాస్ కింద ఉన్న కొవ్వొత్తి :
కొంచెం ఎక్కువ సేపు నిలబడి, "నా దగ్గర గాలి కొంచెం ఎక్కువే, కానీ ఎక్కువసేపు మాత్రం వెలగలేను!" అని ఆరిపోయింది.

పెద్ద గ్లాస్ కింద ఉన్న కొవ్వొత్తి :
ఇంకా ఆనందంగా వెలుగుతూ, "నా దగ్గర గాలి బాగానే ఉంది! నేను ఇంకా కొంతసేపు వెలిగిపోగలను!" అని ఎక్కువసేపు వెలిగి ఆరిపోయింది.

గ్లాస్ లేకుండా ఉన్న కొవ్వొత్తి :
మిగతావారిని చూసి నవ్వుతూ, "అయ్యయ్యో! నాకు అయితే గాలి ఎప్పటికప్పుడు వస్తూనే ఉంది కదా! అందుకే నేను ఇంకా ఎక్కువసేపు వెలుగుతాను!" అని చెప్పింది.

ఏమైంది అంటే!
చిన్న గ్లాస్‌లో గాలి చాలా తక్కువ, అందుకే మంట త్వరగా ఆరిపోతుంది. పెద్ద గ్లాస్‌లో గాలి ఎక్కువ, అందుకే మంట ఎక్కువసేపు వెలుగుతుంది. గ్లాస్ లేకపోతే గాలి ఎప్పటికప్పుడు వస్తూనే ఉండటం వల్ల మంట ఇంకా ఎక్కువసేపు వెలుగుతుంది.
"మంట కూడా మనలాగే ఊపిరి పీల్చుకోలేకపోతే ఎక్కువ సేపు మండలేదు."

## బొమ్మల ఆధారంగా ఊహించి కథ రాయండి.



.............................................

.............................................

.............................................

.............................................

.............................................

.............................................

.............................................

.............................................

.............................................

.............................................

.............................................

.............................................




## సోనీ మరియు మాయా విత్తనం
## Sony and the Magic Seed

ఒక రోజు పాఠశాల ఆవరణలో సోనీకి ఒక చిన్న విత్తనం కనిపించింది.

One day in her school yard, Sony found a tiny seed.

విత్తనాన్ని ముట్టుకోగానే అది మృదువుగా ఆమె పేరు పిలిచింది.

When she touched it, the seed softly whispered her name.

సోనీ ఆ విత్తనాన్ని తన కిటికీ పక్కన ఉన్న చిన్న కుండిలో నాటింది, నీళ్లు పోసింది.

Sony planted the seed in a small pot near her window and watered it.

ఒక ఉదయం ఆ విత్తనం మొలకెత్తి, చిన్న మొక్కగా పెరిగి, రంగు రంగుల పూలు పూసింది.

One morning it sprouted, grew into a plant, and bloomed with colorful flowers.

ఆ పూల చెట్టు సోనీకి మంచి స్నేహితురాలైంది.

The flower plant became Sony's best friend.

ప్రతి రోజూ ఆ చెట్టు ఉదయం నుంచి చూసిన సంగతులను అందమైన కథలుగా సోనీకి చెప్పేది.

Every day, the tree shared wonderful stories about everything it had seen since morning.

సోనీ అప్పుడు గ్రహించింది. చిన్నదైనా పెద్ద అద్భుతాలు చేయగలదు. దాన్ని ప్రేమగా చూసుకోవాలి.

Sony understood that even small things can create big wonders. We just need to care for them.

రచన: దామోదర్, చిగురు

కింది లాజికల్ రీజనింగ్ చదివి, ఆలోచించి సరైన దానిని ఎంపిక చేద్దాం!
మీకు తెలియని వాటిని అడిగి తెలుసుకుందాం, అలానే వదిలేయకూడదు.





# లాజికల్ రీజనింగ్

1. కింది వాటిలో పండు కాని దాన్ని గుర్తించండి?
   (అ) మిరపకాయ (ఆ) మామిడికాయ
   (ఇ) బొప్పాయికాయ (ఈ) జామకాయ

2. కింది వాటిలో ఉడికించినది ఏది?
   (అ) పాలు (ఆ) గుడ్లు
   (ఇ) అన్నం (ఈ) ప్రతి పండు

3. ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయం లేవగానే చేయవలసిన పని కింది వాటిలో ఏది?
   (అ) నడవడం (ఆ) కూర్చోవడం.
   (ఇ) నీళ్ల తాగడం (ఈ) పడుకోవడం

4. శరీరంలో రక్తం లేని భాగం ఏది?
   (అ) మెదడు (ఆ) గుండె
   (ఇ) ఊపిరి తిత్తులు (ఈ) కార్నియా

5. కింది వాటిలో వేరైనది?
   (అ) పర్వతము (ఆ) ఎడారి
   (ఇ) అడవి (ఈ) సముద్రం

6. పుస్తకం – చదవడం. ఫలం – ......?
   (అ) తాగుతాం (ఆ)చూస్తాం
   (ఇ) తింటాం (ఈ) వింటాం

7. క్రింది వాటిలో ప్రత్యేక లిపి. ఉన్నది ఎవరికి?
   (అ) చెవిటి (ఆ) మూగ
   (ఇ) అంధులు (ఈ) నత్తి

8. క్రింది వాటిలో ఒకే సమూహానికి చెందని దానిని గుర్తించండి?
   (అ) కత్తి (ఆ) ప్రాంతం
   (ఇ) ప్రదేశం (ఈ) చోటు

9. 1 గంటలో 60 నిమిషాలు అయితే, 3గంటల్లో నిమిషాలు?
   (అ) 230 (ఆ) 120
   (ఇ) 190 (ఈ) 180

10 క్రింది వాటిలో నీటిని మాత్రమే తాగి తిననిది ఏది?
   (అ) కుక్క (ఆ) మొసలి
   (ఇ) చెట్టు (ఈ) ఆవు





చైత్ర , ఆరవ తరగతి, కనుముక్కల
ఈ. రిషిప్ ప్రియా, బృందావన బాలల సంఘం
ఎల్జీబినగర్





# ఇంగ్లీష్ - వింగ్లీష్

## When do we use "WHO"?

**"WHO" means we are asking about a *person*.**
**"WHO"** అంటే మనం వ్యక్తి గురించి అడుగుతున్నాం.

We use **WHO** to ask **which person?**
WHO అంటే ఎవరు? అని అడగడానికి.

### Examples :

**Who are you?** మీరు ఎవరు?
**Who is your best friend?**
మీ అత్యంత స్నేహితుడు ఎవరు?
**Who is your favourite teacher?**
మీకు ఇష్టమైన టీచర్ ఎవరు?
**Who are your parents?**
మీ తల్లిదండ్రులు ఎవరు?
**Who teaches you maths?**
మీకు గణితం ఎవరు చెప్తారు?
**Who helps you at home?**
ఇంట్లో మీకు ఎవరు సహాయం చేస్తారు?
**Who is standing at the door?**
డోరు దగ్గర ఎవరు నిలబడి ఉన్నారు?
**Who wrote this story?**
ఈ కథ ఎవరు రాశారు?
**Who is playing outside?**
బయట ఎవరు ఆడుతున్నారు?
**Who drew this picture?**
ఈ చిత్రాన్ని ఎవరు గీశారు?
**Who is your sangha leader?**
మీ సంఘ నాయకుడు ఎవరు?
**Who brings you to school?**
నిన్ను స్కూల్‌కి ఎవరు తీసుకువస్తారు?
**Who is your favourite hero or heroine?**
మీకు ఇష్టమైన హీరో/హీరోయిన్ ఎవరు?

## కింది వాక్యాలను వీలైనన్ని ఎక్కువ సార్లు పైకి చదవండి

Exercise :

Who — is — going / writing / sleeping / reading / walking / speaking — ?

మీరు ఇలాంటి వాక్యాలు రాయడానికి ప్రయత్నం చేసి చూడండి.

________________________________________
________________________________________
________________________________________
________________________________________
________________________________________
________________________________________
________________________________________
________________________________________
________________________________________
________________________________________
________________________________________
________________________________________
________________________________________
________________________________________

రచన: యామిని,
అసోసియేట్, చిగురు టీం.



బి. మీనాక్షి, ఏడవ తరగతి,
గంగాధర్ తిలక్ బాలల సంఘం





అనుశ్రీ, 3వ తరగతి, శ్రీహరిపురం,
చాచా నెహ్రూ బాలల సంఘం



హెచ్. సుజిత, పి.కొత్తపల్లి



పి.ప్రవీణ్, 4వ తరగతి,
రెడ్డివారిపల్లి, రామగిరి




జి. హర్షవర్ధన్, 9వ తరగతి,
ఆకాశం బాల సంఘం, చిన్నప రెడ్డిపల్లి



హెచ్. చరణ్, ఆరవ తరగతి,
పి.కొత్తపల్లి, రామగిరి మండలం.




హెచ్.విష్ణువర్ధన్,
7వ తరగతి,
సింహం బాలల సంఘం





ఎస్. మహేష్, ఏడవ తరగతి,
రెడ్డిపల్లి, శ్రీరామ బాలల సంఘం



హెచ్.సుజిత్, పి. కొత్తపల్లి
రామగిరి మండలం





పి. అర్చన, 8వ తరగతి,
చిన్నప రెడ్డి పల్లి ,ఆకాశం బాలల సంఘం




ఏ. సింధు ప్రియా, ఎనిమిదో తరగతి,
తేనెల బాలల సంఘం



హంసప్రియ, 4వ తరగతి,
మాదాపురం,
ఝాన్సీ బాలల సంఘం

బి. కాశీ వరప్రసాద్,
8వ తరగతి, పోలేపల్లి



ఎం. పుష్పలత. 8వ తరగతి ,
గొల్లపల్లి , గులాబీ బాలల సంఘం






సంతోష్, 8వ తరగతి, నల్లూరు,
తామర పువ్వు బాలల సంఘం






ఎం.నవ్య శ్రీ, ముష్టి కోవెల



అక్షయ. గరి మేకలపల్లి
నెహ్రూ బాలల సంఘం



మారుతి, ఐదవ తరగతి, ముత్యాలంపల్లి.






హేమలత, ఏడవ తరగతి,
పాలవెల్లి బాలల సంఘం
నాగసముద్రం



బి. ప్రవీద్, రెడ్డివారిపల్లి, రామగిరి



బి.యామిని బాయి, ఐదవ తరగతి,
పాలపుంత బాలల సంఘం





జి.పూర్విక, 4వ తరగతి, ఇస్లాపురం





టి.చంద్రకళ, 8వ తరగతి, నారనాగేపల్లి.



# రవి –తోట

చెన్నేకొత్తపల్లిలో రవి అనే అబ్బాయి ఉండేవాడు. ప్రతి ఉదయం రైతులను చూస్తూ, "ఇంత కూరగాయలు ఎలా పండిస్తారు?" అని ఆశ్చర్యపడేవాడు.

ఒక ఆదివారం, రవి టింబక్టు కలెక్టివ్ ధరణి డెమో ప్లాట్‌కి వెళ్లాడు. అక్కడ సేంద్రియ ఎరువులతో ఎలా పంటలు పెంచాలో చూశాడు.

అక్కడ, లక్ష్మమ్మ అనే రైతు నవ్వుతూ,"రవి!, కూరగాయలు పెంచాలనుకుంటావా?" అని అడిగింది. రవి వెంటనే అంగీకరించాడు.

లక్ష్మమ్మ టమాటా,పాలకూర గింజలు ఇచ్చి, "ఇవి త్వరగా పెరుగుతాయి, అందరికీ ఉపయోగం," అని రవితో చెప్పింది.
రవి ఆనందంగా ఇంటికి వచ్చి , తన చిన్న తోట మొదలుపెట్టాడు.



1. నేల సిద్ధం:
వెనుక ఉన్న చిన్న స్థలాన్ని శుభ్రం చేశాడు. రాళ్లు, ప్లాస్టిక్ తొలగించాడు. మట్టిని మెత్తగా చేసి,"ఇసుకలా మెత్తగా ఉండాలి" అని లక్ష్మమ్మ మాట గుర్తు పెట్టుకున్నాడు.

2. గింజలు నాటడం:
చిన్న గుంతలు చేసి గింజలు వేసాడు. మట్టితో మృదువుగా కప్పి, "పెరగండి నా చిన్న గింజలూ," అని ప్రేమగా అన్నాడు.

3. ప్రతి రోజు నీళ్లు పెట్టడం:
ప్రతి ఉదయం బకెట్‌లో నీళ్లు తెచ్చి నెమ్మదిగా చల్లేవాడు. "ఎక్కువ నీళ్లు పెట్టకూడదు," అని జాగ్రత్తపడేవాడు.

4. మొక్కల సంరక్షణ:
కలుపు మొక్కలు తీసేశాడు. పురుగులను నెమ్మదిగా తొలగించాడు. చిన్న రైతులా రోజూ మొక్కలను చూసుకున్నాడు.

కొన్ని రోజుల్లో పచ్చని ఆకులు... పూలు.. చిన్న పిందెలు... తర్వాత ఒక రోజు ఎర్రని టమోటాలు, పచ్చని పాలకూర కనిపించాయి! రవి ఉల్లాసంగా, "అమ్మా! నాన్నా! నా మొక్కలు పెరిగాయి!" అని అరిచాడు.

తల్లిదండ్రులు గర్వంగా, "వ్యవసాయం అనుకున్నంత సులభం కాదు కానీ నువ్వు బాగా చేశావురా, నీ ధైర్యం,శ్రమ,వాటిపై గల నీ ప్రేమ నీకు మంచి చేశాయి " అన్నారు.

రవి తన కూరగాయలను పొరుగింటివారికి కూడా పంచాడు. అందరూ "బాగుంది రవి! నీలో రైతు మనసుంది!" అని ఆశీర్వదించారు.
ఆ రాత్రి రవి చిరునవ్వుతో "టింబక్టు కలెక్టివ్, ధరణిలో నేర్చుకున్నది నా చిన్న తోటకి ఎంతో ఉపయోగమైంది." అనుకున్నాడు.



రచన: శ్రేయశ్విని
సేంద్రియ వ్యవసాయం అసోసియేట్,
టింబక్టు కలెక్టివ్




















చిరునామ : టింబక్టు కలెక్టివ్, మోడల్ స్కూలు దగ్గర, చెన్నేకొత్త పల్లి(గ్రా)(పో)(మం), శ్రీ సత్యసాయి(జిల్లా), ఆంధ్రప్రదేశ్- 515 101

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108

the timbaktu collective
life, we celebrate you